



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 235 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 13-12-2025 | పేజీలు-8 | వెల: రూ. 5.00

# జనగణనకు రూ.11,718 కోట్లు

## దేశంలో రెండుదశల్లో జన కుల గణన

- పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పీఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రా మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్




న్యూఢిల్లీ, డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక ని -మిగతా 2 లో



# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

- ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు
- మెస్సీకి జి కేటగిరీ భద్రత
- 450 సీసీ కెమెరాలను ఏర్పాటు
- పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్

హైదరాబాద్,డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం -మిగతా 2 లో





# బీహార్‌లో హెచ్ఐవీ కలకలం..

- ఒక్క జిల్లాలోనే 7,400 మందికి పాజిటివ్..
- 400 మంది చిన్నారులే

న్యూఢిల్లీ
బీహార్ రాష్ట్రంలో హెచ్ఐవీ పాజిటివ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క సీతామర్హి జిల్లాలోనే ఏకంగా 7,400 మందికిపైగా హెచ్ఐవీ పాజిటివ్‌గా తేలింది. వారిలో 400 మందికిపైగా చిన్నారులే ఉండటం గమనార్హం. జిల్లా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ షాకింగ్ వాస్తవాలు బయటపడ్డాయి.400 మందికిపైగా పిల్లలకు వారి తల్లిదండ్రుల నుంచి వైరస్ సంక్రమించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇది చాలా ఆందోళనకరమైన పరిస్థితి అని వైద్య అధికారులు తెలిపారు. తల్లిదండ్రుల్లో ఎవరికి హెచ్ఐవీ ఉన్నా, పుట్టబోయే పిల్లలకు ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ పరిస్థితిపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ హసీన్ అక్తర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి నెలా సగటున 50 నుంచి 60 కొత్త హెచ్ఐవీ కేసులు నమోదవుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం గుర్తించిన బాధితుల్లో దాదాపు 5,000 మంది రోగులకు వైద్య చికిత్స, మందులు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. హెచ్ఐవీపై ప్రజల్లో అవగాహన లేకపోవడమే ఈ పరిస్థితికి కారణంగా ఆయన పేర్కొన్నారు.

## రష్యా-ఉక్రెయిన్ పోరు కొనసాగితే

# మూడో ప్రపంచ యుద్ధమే




- గత నెలలో 25 వేల మంది ప్రాణాలు కోల్పోయారు
- రక్తపాతం ఆగిపోవాలని తాను కోరుకుంటున్నా
- అందుకు తాము చాలా కష్టపడి పనిచేస్తున్నాం
- అది చాలా ప్రమాదకరమని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

న్యూఢిల్లీ
రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని హెచ్చరించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. గత నెల రోజుల్లో యుద్ధంలో దాదాపు 25 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.రక్తపాతం ఆగిపోవాలని తాను కోరుకుంటున్నానని ట్రంప్ చెప్పారు. గత నెలలో 25 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, అందులో ఎక్కువమంది సైనికులే ఉన్నారని తెలిపారు. బాంబులవల్ల మరికొందరు చనిపోయారని, ఇది వెంటనే ఆగిపోవాలని, అందుకు తాము చాలా కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. ఇలాంటి పోరు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందని, అది చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. -మిగతా 2 లో

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం
- ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



హైదరాబాద్ డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
: తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి -మిగతా 2 లో



# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

- సీఎం రేవంత్, కేటీఆర్‌లతో వేర్వేరుగా భేటీ
- వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చ
- రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరణ

హైదరాబాద్ డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. -మిగతా 2 లో



# కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి

- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ డిమాండ్
- ఆ మేరకు సీఎంకు విజ్ఞప్తి చేస్తానని వ్యాఖ్య
- పంచాయతీల్లో గెలుపే తమ పనికి గీటురాయని వెల్లడి
- గెలిచిన కాంగ్రెస్ మద్దతుదారులకు అభినందనలు
- రెండు, మూడు విడతల్లోనూ గెలిపించాలని విజ్ఞప్తి

హైదరాబాద్
బీఆర్ఎస్ నేతల అవినీతికి సంబంధించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై విచారణ జరిపించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిని కోరతానని ఆయన వ్యాఖ్యానించారు. ఆమెకు ముఖ్యమంత్రి కావాలనే ఆశ ఉండటంలో తప్పు లేదనీ, అయితే మనిషి అత్యాశ ఉండకూడదని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి అజారుద్దీన్, కార్పొరేషన్ చైర్మన్లు మల్‌రెడ్డి రాంరెడ్డి, రియాజ్, మెట్టు సాయి కుమార్, అధికార ప్రతినిధి లింగం యాదవ్ తదితరులతో కలిసి మహేశ్ కుమార్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. నూతన సర్పంచ్‌లుగా గెలిచిన కాంగ్రెస్ మద్దతుదారులకు ఆయన అభినందనలు తెలిపారు. మొదటి విడత ఎన్నికల్లో 4,230 పంచాయతీలకు గాను -మిగతా 2 లో

## పంచాయితీ ఫలితాలతో

# కాంగ్రెస్ పతనం

- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాంది
- పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు




హైదరాబాద్, డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. -మిగతా 2 లో


# మేడారంలో మాస్టర్ ప్లాన్..



- అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క

-తాడ్వాయి
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరగబోయే సమ్మక్క-సారలమ్మ గిరిజన మహా జాతరకు వచ్చే సందర్శకులు అమ్మవార్ల గద్దెలను సునాయాసంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకునే విధంగా చేపట్టిన మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులను -మిగతా 2 లో

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా


2 లో

- ఎప్పటికైనా నేను ముఖ్యమంత్రిని అవుతా
- బీఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

మొదటి తరువాయి



చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆజబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

మొదటి తరువాయి

శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

### రష్యా-ఉక్రెయిన్ పోరు కొనసాగితే
## మూడో ప్రపంచ యుద్ధమే

మొదటి తరువాయి

ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు.నాలుగేళ్లుగా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల్లో పురోగతి లేకపోవడంపై ట్రంప్ అసహనంతో ఉన్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ అన్నారు. ట్రంప్ ఆయా దేశాల అధికారుల నుంచి మాటలు కాకుండా ఫలితాలు కోరుకుంటున్నారన్నారు. చర్చలతో విసిగిపోయిన అధ్యక్షుడు చర్యలకు సిద్ధమైనట్లుగా తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడంలో ట్రంప్ పరిపాలనా సిబ్బంది చురుకుగా ఉన్నారని చెప్పారు. యుద్ధం ముగించేందుకు ట్రంప్ 28 సూత్రాలతో శాంతి ప్రణాళికను ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై అసంతృప్తిగా ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ 20 పాయింట్లతో కొత్త ప్రణాళికను ప్రతిపాదించారు. దీన్ని అగ్రరాజ్యం అమెరికాకు ఇప్పటికే అందించినట్లు తెలిపారు. డాన్‌బాస్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించేందుకు సిద్ధంగా లేమని స్పష్టంచేశారు. ఉక్రెయిన్ పునర్నిర్మాణం, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విస్తృత ప్రణాళికపై అమెరికాతో చర్చిస్తామని చెప్పారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా
- బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో



తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# జనగణనకు రూ.11,718 కోట్లు

మొదటి తరువాయి

ర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయకంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం

ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

మొదటి తరువాయి

కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని



ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

### హైదరాబాద్‌లో
## అఖిలేశ్ యాదవ్

మొదటి తరువాయి

ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన అఖిలేశ్.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నా యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ అన్నారు

## కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి

మొదటి తరువాయి

కాంగ్రెస్ మద్దతుదారులు 2,600 పైచిలుకు స్థానాల్లో గెలిచినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవమైన చోట్ల కూడా 90 శాతం కాంగ్రెస్ మద్దతుదారులే గెలిచారని చెప్పారు. చాలా చోట్ల బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారీగా కలిసి పోటీ చేశాయని ఆయన విమర్శించారు. వెయ్యికి దగ్గరగా బీఆర్ఎస్, 200 లోపు బీజేపీ, 40 స్థానాలు సీపీఐ (ఎం), 30 స్థానాల్లో సీపీఐ అభ్యర్థులు గెలిచినట్లు వివరించారు. రెండో విడత, మూడో విడత ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ మద్దతుదారులకు పట్టం కట్టాలని పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలనకే ప్రజలు పట్టం కట్టారని మహేశ్ కుమార్ చెప్పారు. 15 నెలల్లో 80 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామనీ, ఉచిత బస్సు మొదలుకొని సన్న బియ్యం పంపిణఈ వరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. వీటితోపాటు కాంగ్రెస్ అమలు చేస్తున్న సామాజిక న్యాయానికి మెచ్చి జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్‌కు 25 వేలకుపైగా మెజార్టీ ఇచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ పట్ల పెట్టుబడిదారులకు నమ్మకం పెరిగిందనీ, గ్లోబల్ సమ్మిట్‌తో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో వచ్చిన పెట్టుబడులు ఎన్ని? అని ఆయన ప్రశ్నించారు.

## మేడారంలో మాస్టర్ ప్లాన్..

మొదటి తరువాయి

సకాలంలో పూర్తి చేయాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, జంపన్న వాగు వద్ద పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాసరాజు, ములుగు డీఎస్పీ రవీందర్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కల్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఆర్అండ్‌బీ, ఈఎన్‌సీ మోహన్ నాయక్, ఇంజనీరింగ్, పోలీస్, వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిలో "విశ్వ మానవ ఆరోగ్య రక్షణ మరియు చట్టాలపై అవగాహన" దినోత్సవం






**నల్గొండ, డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా ఆస్పత్రి నందు "విశ్వ మానవ ఆరోగ్య రక్షణ మరియు చట్టాలపై అవగాహన" దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ భీమార్జున్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత ఎంత అవసరమో, చట్టాలపై అవగాహన "లీగల్ లిట్రసి" ఎ కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన ఉంటేనే మనిషి ఆత్మగౌరవంతో సమాజంలో తలెత్తుకొని, తన హక్కులను కాపాడుకుంటూ, ఎవరి వల్లనూ అన్యాయానికి గురికాకుండా జీవించగలుగుతారని అన్నారు. దీనికోసమే జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పనిచేస్తుందని, ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. డాక్టర్ నాగేష్, ఇంచార్జి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని భారత రాజ్యాంగం పీఠికలో స్పష్టంగా ఉందని తెలిపారు. దీనికి అనుగుణంగా పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు, సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సి.ఎచ్.సి.లు, ఏరియా హాస్పిటల్స్, జిల్లా ఆస్పత్రులు ఏర్పాటు చేసి, వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా ప్రజలకు 24 గంటలు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. డాక్టర్ తిరుపతిరావు, జిల్లా మాస్ మీడియా అధికారి మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, గర్భవిచ్ఛితి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, సి.ఒ.టి.పి. చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సర్పంచుల ఘన సన్మానం





**షాద్ నగర్, డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సర్పంచులకు ఘన సన్మానం జరిగింది. షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల గూడూరు గ్రామపంచాయతీ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన ఉప్పల దయానంద్ గుప్త, ఫరూక్‌నగర్ మండల భీమారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ఎల్కుర్తి గీతా వీరేశంలను మహాసభ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా మహాసభ అధ్యక్షులు గందే సురేష్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలో రాణించి ప్రజాసేవలో నిస్వార్థంగా కృషి చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. సమాజంలో ఆర్యవైశ్యులకు మంచి పేరు తేవడం తమ బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా, మాజీ అధ్యక్షులు అ. నుమరి మురళీధర్ గుప్తా, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ జిల్లా మల్పెద్ది శ్రీనివాస్ గుప్తా, జిల్లా యువజన సంఘం కోశాధికారి, సామాజిక కార్యకర్త నీల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి



**మేడ్చల్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ అధ్యక్షుడు కట్టెల మల్లేష్, కార్యదర్శి గడ్డమీది అశోక్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని, వెంటనే అందించాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందజేయాలని, జర్నలిస్టుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ఎమ్‌ప్యానల్‌మెంట్‌లో చేర్చాలని, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందిస్తూ, తమ పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, మిగతా అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా, టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి. శంకర్, చిన్న బాబు, రహీం ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జల్సా వాల్ పోస్టర్ విడుదల




**ఆమనగల్లు, డిసెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వనపర్తి జిల్లా కొత్తకోట ఏ టు జెడ్ రాయల్ ఫంక్షన్ హాల్లో ఆబిద్ ఉసైని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 21న జరగనున్న కాజా గరీబ్ నవాజ్ కాన్ఫరెన్స్ జల్సా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం పట్టణ కేంద్రంలోని మహమ్మదీయ మసీద్‌లో కమిటీ అధ్యక్షుడు ఖాదర్ ఖాద్రి సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 21న జరిగే జల్సా కార్యక్రమంలో పట్టణ మరియు మండల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా హుజూర్ ఖాజిం పాషా నూతన మసీద్ భూమి పూజ కూడా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబా షెఫద్దీన్ ఖాదిరి, చాంద్ పాషా, అబ్దుల్ ఖాదర్, మహబూబ్ అలీ, మోహీన్, సిరాజ్ జహీర్, జహంగీర్ పాషా, బాబా, కరీం, రఫీ, షాకీర్, జునైద్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రేమ ప్రవాహిని రథయాత్ర



**ఆమనగల్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి పురస్కరించుకొని కేంద్ర సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేమ ప్రవాహిని రథయాత్ర శుక్రవారం ఆమనగల్ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన ప్రేమ ప్రవాహిని వాహనాన్ని భక్తులు ఊరేగింపుగా ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల గుండా సాగిన రథయాత్రలో సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు దేవుళ్ల వేషధారణలో ఆకట్టుకోగా, భజన కీర్తనలు, సంకీర్తనలు, కళాకారుల కోలాటాల విన్యాసాలతో పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు పుష్పాలను చల్లుతూ తమ భక్తిని వ్యక్తం చేశారు. సత్యసాయి నామస్మరణతో వీధులన్నీ మారుమ్రోగాయి. ఈ కార్యక్రమానికి సత్యసాయి సేవాసమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాదగిరిరావు, సరూర్‌నగర్ సేవాసమితి కన్వీనర్ హరి, ప్రముఖ సత్యసాయి భక్తుడు గుబ్బ ఈశ్వరయ్య ముఖ్య అతిథులుగా వహోజరయ్యారం. శతజయంతి పురస్కరించుకొని భక్తుడు ఆలేటి నారాయణసాగర్ పేదలకు రగ్గులు పంపిణీ చేయగా, అనంతరం ఆమనగల్ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మందిరం వద్ద భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ దొంతు శ్రీనివాస్, సీనియర్ ప్రతినిధులు దొంతు పుల్లయ్య, దొంతు విశ్వనాథం, కృష్ణారెడ్డి, గోల్డ్ రాము, ఆమనగంటి సంజీవ్ కుమార్, బ్రహ్మం, గందె శేఖర్, శంకర్, అలాజిగౌడ్, పోలిశెట్టి శ్రీను, ప్రభాకర్, వేణు, గుర్రం కేశవులు, పాపిశెట్టి రాము, గుర్రం సురేష్, మహిళ సేవాసమితి కన్వీనర్ దొంతు సంధ్య, దొంతు విజయలక్ష్మి, సృజన, అలివేలు, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు బద్దలు కొట్టిన కొమ్ము చంద్రశేఖర్



**తెలకపల్లి, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలకపల్లి మండల కేంద్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారు కొమ్ము చంద్రశేఖర్ అఖండ విజయాన్ని సాధించారు. 1665 ఓట్ల మెజారిటీతో రికార్డు స్థాయిలో గెలుపొందిన ఆయనను గ్రామ ప్రజలు ఘనంగా అభినందించారు. విజయం అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా అభివృద్ధి నిలిచిపోయిన తెలకపల్లి గ్రామాన్ని ఉన్నత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో గ్రామానికి అవసరమైన అన్ని సౌకర్యాలను అందించి, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

## రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మద్దతు తో భీమారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**మంచిర్యాల జిల్లా, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భీమారం గ్రామాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మద్దతుతో అభివృద్ధి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భీమారం సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి అన్నారు. శుక్రవారం రోజున భీమారం గ్రామంలోని బీసీ హాస్టల్, పెరికగూడెం ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రజలు బ్యాట్ గుర్తు సీరియల్ నెంబర్ (3) పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని, తద్వారా ప్రభుత్వం గ్రామానికి అధిక నిధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధికి కృషి చేస్తా



కట్టాల్: డిసెంబర్ 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)

: మండల పరిధిలోని పెద్ద వేములోని బావి తండా సర్పంచి అభ్యర్థిగా కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న రామావత్ భూనాథ్ నాయక్ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు, ఈ సందర్భంగా భూనాథ్ మాట్లాడుతూ పెద్ద వేములోని బాయి తండా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గతంలో సర్పంచిగా తాండ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చానని మరొక్కసారి సర్పంచిగా అవకాశం కల్పిస్తే తండాను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొండనాగుల ముస్లిం మైనార్టీలతో సమావేశం





అమ్రాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముస్లిం మైనార్టీ మత పెద్దలతో సమావేశం జరిగినది. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఘన సన్మానం చేశారు.సమావేశంలో మాట్లాడిన వంశీకృష్ణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ముస్లిం మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. కొండనాగుల సర్పంచ్ అభ్యర్థి కాట్రాజ్ పద్మాను గెలిపించాలని ముస్లిం మైనార్టీ సోదరులను కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మత పెద్దలు, నిరంజన్ షావలి, దర్గాచైర్మన్ మహమ్మద్ రఫీ, మున్సిపాలిటీ కౌన్సిలర్ బాబా, అధ్యక్షులు ముక్తార్, జహీర్, రషీద్, రజాక్, శ్రీపతిరావు, కాజా యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):



తిమ్మాపూర్ మండల కేంద్రంలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలేనని, చిన్నప్పటి నుంచే తర్ఫీదు ఇవ్వడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులు తెలుగుతో పాటు ఇంగ్లీషులో మాట్లాడడం నేర్చుకోవాలని, చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని ప్రోత్సహించారు.అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల తొలి మెట్టు కావడంతో వాటిని అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, బోధన స్థాయి గురించి తెలుసుకొని, ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

# కుబ్య తండలో సర్పంచ్ అభ్యర్థి దేవి -దేవరాజ్ ప్రచారం



మాడుగుల, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

మాడుగుల మండలంలోని కుబ్య తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నేనవత్ దేవి -దేవరాజ్ గ్రామ ప్రజలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారంలో మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాభివృద్ధి కోసం తాము కృషి చేస్తామని, ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని అభ్యర్థులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుబ్య తండ గ్రామపంచాయతీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

# గెలిచిన సర్పంచులను సన్మానించిన సుడా చైర్మన్



కరీంనగర్ రూరల్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వయంగా వారి వద్దకే వెళ్లి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచులతో పాటు ఇతర సర్పంచులను కూడా అభివృద్ధిలో భాగస్వాములుగా చేసుకోవాలని కోరారు. ఇప్పటికే పలు గ్రామాల్లో సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను చేరవేసే విధంగా కృషి చేయడం కొనసాగిస్తామని తెలిపారు.సర్పంచులు తమ గెలుపుకు సహకరించిన సుడా చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.సన్మానం పొందిన వారిలో బోగొండ అయిలయ్య (చామనపల్లి), కూర నరేష్ రెడ్డి (చర్లభూత్కూర్), మోతె ప్రశాంత్ రెడ్డి (దుబ్బపల్లి), గుర్రం సంధ్య తిరుపతి (బహదూర్ ఖాన్‌పేట్), బొద్దుల విజయలక్ష్మి (ఫకీర్‌పేట్), భాషవేని సరోజన మల్లేశం (చేగుర్తి), వడ్లూరి అంజయ్య (నల్లగుంటపల్లి), ఆకుల యాదగిరి (తహర్ కొండాపూర్) ఉన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ ప్రారంభం




పెద్దపల్లి, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్

: పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను జిల్లా జడ్జి సునీత కుంచాల, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ కలిసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి, ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి.

ఎలిగేడు, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)



గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని శుక్రవారం ప్రిసైడింగ్ ఆఫీసర్లకు రైతు వేదిక నందు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు ,తహసిల్దార్ యాకన్న, ఎంఈఓ నరేంద్ర చారి, ఎంపీఓ , కిరణ్ పంచాయతీ మండలంలోని కార్యదర్శులు మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రెసిడెంట్ అధికారులు పాల్గొన్నారు.

# చారకొండ సర్పంచ్ అభ్యర్థి బలరాం గౌడ్‌కు కాంగ్రెస్ మద్దతు



చారకొండ, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

చారకొండ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బలరాం గౌడ్‌కు మద్దతుగా పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు జరిగిన ఈ ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ఈ సందర్భంగా అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతటి రజిత మల్లేశ్, మాజీ జడ్పీటీసీ రాంబాబు, అప్ప శివ, అచ్చంపేట ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు చింతల రాజ్ గోపాల్ తదితరులు బలరాం గౌడ్‌కు మద్దతు ప్రకటించారు.గ్రామాభివృద్ధి కోసం బలరాం గౌడ్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలను కోరారు.

# నూతన సర్పంచ్ కు ఘన సన్మానం



వెల్దండ, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

వెల్దండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన నూతన సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్‌లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. నాలుగో వార్డ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గోరేటి భరత్, జంగిలి ఆనంద్, జంగిలి రఘు, కూన నాని, కూన పాండు, ప్రకాష్, జంగిలి లాజర్, అల్లడి మణమ్మ, కూన సందీప్, జంగిలి మహేందర్, కూన బన్నీ, జంగిలి జాషువా తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా వెల్దండ నూతన ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ఎర్ర శీనును కాంగ్రెస్ పార్టీ నాయకుడు బసవ నోని సురేష్ శాలువతో ఘనంగా సన్మానించారు.

# రెండోవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ, డిసెంబర్ 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):

ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి .ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే పైన పేర్కొన్న 10 మండలాలలో ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకుగాను 2898 మంది ప్రిసైడింగ్ అధికారులు ,3334 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు అవసరం కాగా, ఇందుకు సంబంధించి ఆయా మండలాల వారిగా 2418 బృందాలను ఏర్పాటు చేస్తూ ర్యాండమైజేషన్ ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తోపాటు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఈడీఎం దుర్గారావు,ఎన్ ఐ సి అధికారి ప్రేమ్ తదితరులు ఉన్నారు.అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ ,ఇతర అధికారులు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్రస్థాయిలో మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలి

**-జాతీయ విపత్తుల అధికారులు**




**నల్లగొండ ,డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వరదలు పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్రస్థాయిలో మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించే విషయమై విషయమై శుక్రవారం ఢిల్లీ నుండి జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరదలు, పారిశ్రామిక ప్రమాదాలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ఈనెల 22న మాక్ ఎక్సర్ సైజు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఇందుకుగాను ఈ మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా అవసరమైన సూచనలను, దిశా నిర్దేశాన్ని ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు తెలియజేశారు. అంతేకాక మాక్ ఎక్సర్సైజ్ అనంతరం మరోసారి సంబంధిత శాఖల అధికారుల తో సమన్వయ సదస్సును ఏర్పాటు చేసి వరదలు, పారిశ్రామిక ప్రమాదాల నివారణకై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా చేపట్టాల్సిన చర్యలపై పునఃప్రణాళిక రూపొందించాలని, ఈ సదస్సులో నిష్ణాతుల అభిప్రాయాలను, సూచనలను పరిగణలో తీసుకొని ప్రణాళిక రూపకల్పనపై దృష్టి పెట్టెందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, ట్రాన్స్పోర్ట్, పౌరసరఫరాలు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ,ప్రజారోగ్యం, పంచాయతీరాజ్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులతో పాటు, అందరూ మున్సిపల్ కమిషనర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## బీజేపీ విజయవంతమైన అభ్యర్థులకు సన్మానం





**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. నగునూరు గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా ఎన్నికైన సాయిల్ల మానస మహేందర్ దంపతులు, మొగ్దుంపూర్ సర్పంచ్‌గా ఎన్నికైన మదాసు సినమ్మ, ఉపసర్పంచ్ కూకట్ల రమేష్, వార్డ్ సభ్యుడు సంజీవ్‌లను బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యుడు పాశం తిరుపతి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దాసరి రమణా రెడ్డి, రూరల్ మండల ఉపాధ్యక్షుడు సాయవేణి సదానందం, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు కాల్వ రామచంద్రం, ఒగ్గు కళాకారుడు సాయిల్ల శివయ్య, బీజేపీ నాయకులు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి




**రామచంద్రపురం , డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం ఎల్ఐజీ విద్యా భారత్ హై స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, ఎల్ఐజీ అధ్యక్షుడు యాదగిరి, పాఠశాల యాజమాన్యం గాలి రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల వల్ల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం మెరుగవుతుందని, ప్రతిరోజూ క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని విద్యార్థులకు సూచించారు.కేంద్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, ఇటీవల నేషనల్ స్పోర్ట్స్ పాలసీని ఆమోదించినట్లు తెలిపారు. 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో అగ్ర ఐదు దేశాల్లో నిలపడం లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.విద్యార్థులు స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## యూనివర్సల్ హెల్త్ కవరేజీ డే సందర్భంగా మంథనిలో అవగాహన సదస్సు



**మంథని, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** యూనివర్సల్ హెల్త్ కవరేజీ డే సందర్భంగా మంథని కోర్టు ప్రాంగణంలో అవగాహన సదస్సు జరిగింది.సీనియర్ సివిల్ జడ్జ్ వి. భవాని మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది, పారలీగల్ వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని, సేవలలో లోపాలుంటే మండల న్యాయ సేవా సంస్థను సంప్రదించాలని కోరారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి దీర్ఘకాలిక వ్యాధుల నిర్మూలన కోసం టీకాలు, ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ. సుధారాణి ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గద్దలపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డా. సి.హెచ్. మాధురి మాట్లాడుతూ పిహెచ్‌సిల ద్వారా అందుతున్న వైద్య సేవలను వివరించారు. మహిళలు, యువతుల ఆరోగ్యంపై ప్రతి మంగళవారం “ఆరోగ్య మహిళ” పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో న్యాయవాదులు, వైద్య సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## ఎన్నికల శాంతి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**పెద్దపల్లి, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌తో కలిసి అంతర్గాం మండలంలోని ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలను వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకమని, వ్యక్తిగత దూషణలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఏదైనా ఉద్రిక్తత వాతావరణం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు ప్రశాంతంగా సాగుతాయని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయరాదని హెచ్చరించారు. నియమాలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు అవుతాయని స్పష్టం చేశారు.ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు, సమావేశాలకు అనుమతి లేదని, శాంతియుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రతినిధుల విజ్ఞప్తి




**హుస్నాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఉత్తర తెలంగాణలోని కరీంనగర్‌లో ఉన్న శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు కేటాయించాలని ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని, ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. శాతవాహన యూనివర్సిటీ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే కీలక విద్యాసంస్థగా నిలుస్తుందని, అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వైస్‌చాన్సలర్‌కు సూచించినట్లు తెలిపారు.ఆ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్‌లను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో భీమదేవరపల్లి, ఎలకతుర్తి మండలాల్లో గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలని, ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామాభివృద్ధి జరగాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్లాస్టిక్ నిషేధం, స్టీల్ బ్యాంక్ పంపిణీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో 15 స్థానాలు, ఎలకతుర్తి మండలంలో 11 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నట్లు తెలిపారు. మిగిలిన మండలాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి సాధించాలని ప్రజలను కోరారు. శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించాలని, దానికి సంబంధించిన నివేదికను వైస్‌చాన్సలర్ తయారు చేయాలని సూచించినట్లు తెలిపారు. జిల్లా మంత్రులు కలిసి ముఖ్యమంత్రిని కోరతామని స్పష్టం చేశారు.

## నిమ్మలపల్లి సర్పంచ్ అభ్యర్థిగా తుమ్మ జయప్రకాశ్ రెడ్డి



**పెద్దపల్లి, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నిమ్మలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున తుమ్మ జయప్రకాశ్ రెడ్డి బరిలో నిలిచారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.ఎమ్మెల్యే విజయ రమణారావు ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తానని జయప్రకాశ్ రెడ్డి తెలిపారు. గ్రామంలో కొత్త పాఠశాల భవనం, పంచాయతీ కార్యాలయం, ఆరోగ్య కేంద్రం, మహిళా సంఘాల భవనం, రైతు వేదిక, కమ్యూనిటీ హాలు నిర్మాణం, తాగునీరు విద్యుత్ డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పేద విద్యార్థులకు పుస్తకాలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా చూస్తానని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజా చైతన్యం లక్ష్యంగా తాను సర్పంచ్ అభ్యర్థిగా పనిచేస్తానని జయప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి ఆన్ డ్యూటీ సౌకర్యం

**కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పంచాయతీ ఎన్నికల్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ దశల్లో విధులు నిర్వహించిన సిబ్బందికి పోలింగ్ అనంతరం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పిస్తూ జిల్లా ఎన్నికల అథారిటీ ఉత్తర్వులు జారీ చేసింది. 11, 14 తేదీల్లో విధులు నిర్వహించిన వారు 15న, 14, 17 తేదీల్లో విధులు నిర్వహించిన వారు 18న ఆన్ డ్యూటీకి అర్హులు. మూడు దశల్లోనూ విధులు నిర్వహించిన వారు 15, 18 తేదీల్లో ఈ సౌకర్యం పొందనున్నారు.ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాళీ చరణ్, ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కరీంనగర్‌లో కాంగ్రెస్ గ్రాఫ్ పెంచుతున్న వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఇందుకు నిదర్శనమని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.మైత్రి హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం స్వయంగా కాళ్లకు బల్పం కట్టుకొని గ్రామాల్లో తిరిగానని, ఈ విజయంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీ చీకటి ఒప్పందం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇసుక మైనింగ్, గ్రానైట్ మాఫియాతో కలిసి ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకొని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాన గ్రామాల్లో ఒక పార్టీ పోటీ చేసిన చోట మరో పార్టీ పోటీ చేయలేదని, ఈ ఒప్పందం సర్పంచ్ ఎన్నికల్లో బట్టబయలైందని పేర్కొన్నారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం లేని గ్రామాల్లో సర్పంచ్‌లుగా గెలిచి రికార్డు సృష్టించామని, ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు అనంతల రమేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే




కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు ర్యాండమైజేషన్ విధానంలో పూర్తయిందని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్‌తో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు జరగనున్న మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఇతర ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు.

## ఆరోగ్య సంరక్షణ హక్కులపై అవగాహన కార్యక్రమం




కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : అంతర్జాతీయ సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి (ఎం.సి.హెచ్)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజలకు ఆరోగ్య సంరక్షణ హక్కులు, ప్రభుత్వ ఉచిత ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తఅకు మహేష్ తెలిపారు. ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రాథమిక హక్కు అని, పేదరికం లేదా వివక్ష కారణంగా ఆరోగ్య సేవలు అందకుండా పోకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ఆరోగ్యశ్రీ వంటి పథకాల వివరాలు, వాటి ద్వారా లభించే ఉచిత వైద్య సేవలు, ఆర్థిక సహాయం, మందుల సౌకర్యాలను వివరించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లల సంరక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించే రోగులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు "హెల్త్‌కేర్ లీగల్ ఎయిడ్ క్లినిక్" అందుబాటులో ఉందని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ జీ. వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన్ మాట్లాడుతూ ఆరోగ్య స్కీములపై వివరాలు అందించారు. కార్యక్రమంలో టీబీ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ప్యానెల్ న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# హస్తకళలను ప్రోత్సహించాలి

చరిత్రకారుడు సంకేపల్లి నాగేంద్ర శర్మ




కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) జాతీయ హస్తకళల వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ మార్కెట్ రోడ్‌లోని ప్రభుత్వ గోల్కొండ హస్తకళల విక్రయశాలలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ చరిత్రకారుడు సంకేపల్లి నాగేంద్ర శర్మ ముఖ్య అతిథిగా హాజరై, తెలంగాణ రాష్ట్ర చరిత్ర సంస్కృతిలో భాగమైన హస్తకళలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 2023లో అప్పటి జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఆధ్వర్యంలో ఈ విక్రయశాల సొంత భవనంలో ఏర్పాటు చేయబడిందని గుర్తు చేశారు. కరీంనగర్ ఫిలిగ్రి వెండి నగిషీ కళ విశ్వవ్యాప్తంగా పేరు గాంచిందని, ప్రధాని ఇటీవల మన్ కీ బాత్‌లో ఈ కళాకారుల నైపుణ్యాలను ప్రశంసించారని శర్మ తెలిపారు. ఈ సమావేశానికి మేనేజర్ ఎన్. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ గంజ ఉన్నత పాఠశాల విద్యార్థులు విక్రయశాలను సందర్శించి, పెయింటింగ్, వ్యాసరచన పోటీలలో విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. విక్రయశాలలో నిర్మల్ బొమ్మలు, ఇత్తడి విగ్రహాలు, నారాయణపేట పోచంపల్లి వస్త్రాలు, ఇతర ప్రాంతాల కళాకృతులు అమ్మకాలకు ఉంచినట్లు మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది అరుణ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఫిలిగ్రి కళాకారులు హరిక, ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు ఫిలిగ్రి వస్తువుల తయారీ విధానాన్ని వివరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పరికరాలపై ఏఈ నిర్లక్ష్యం



హుస్నాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన కంప్యూటర్లు, ఇతర పరికరాల కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గత 11 నెలల క్రితం రూ.6 లక్షలు మంజూరు చేసినా ఇప్పటికీ వాటి సరఫరా జరగలేదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు విమర్శించారు. పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ ఏఈ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఆసుపత్రికి కంప్యూటర్లు అందజేయాల్సి ఉన్నా అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు నిలిచిపోయాయని అన్నారు. దీంతో జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ ఆలస్యం అవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెద్ద టెండర్లలో కమీషన్ కోసం ఏఈ అధిక ఆసక్తి చూపుతూనే, ప్రజావసరాల పనులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వారం రోజుల్లోగా రీటెండర్ పిలిచి కంప్యూటర్లు అందజేయాలని, ఏఈపై శాఖాపరమైన చర్యలు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అధికారులపై చర్యలు తీసుకునేంతవరకు బీజేపీ నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

## రామగుండం ఫర్టిలైజర్ సమస్యలపై కేంద్రానికి ఎంపీ వంశీకృష్ణ లేఖ

రామగుండం, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) సాగు సీజన్‌లో యూరియా సరఫరా లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు మరోసారి లేఖ రాసినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. గత సంవత్సరం రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేస్తూ ఈసారి ఎటువంటి కొరత లేకుండా చూడాలని కోరారు. ఆర్ఎఫ్‌సిఎల్ పునరుద్ధరణలో కాకా వెంకటస్వామి, డాక్టర్ వివేక్ వెంకటస్వామి కీలక పాత్ర పోషించారని, అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌తో నేరుగా మాట్లాడి 10 వేల కోట్ల రుణమాఫీ సాధించడంతో ప్రాజెక్టు తిరిగి ఆపరేషన్‌లోకి వచ్చిందని గుర్తుచేశారు. కర్మాగారం పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, సంవత్సరానికి 13 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాల్సిన ప్లాంట్ కేవలం 9 లక్షల టన్నులకే పరిమితమవుతోందని, ఇది యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. హెడ్ఆఫీస్ నోయిడాలో ఉండటం అన్యాయం అని, దానిని రామగుండానికి మార్చాలని ఇప్పటికే పలు లేఖలు రాసినట్లు తెలిపారు. తరచూ షట్‌డౌన్‌లు, రిపేర్లు, సాంకేతిక సమస్యలతో ఉత్పత్తి తగ్గిపోవడం, ఉద్యోగావకాశాలు ప్రభావితమవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి కర్మాగారం నిరంతరం సాఫీగా పనిచేయేలా చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరారు. ఆర్ఎఫ్‌సిఎల్ బలోపేతమే తెలంగాణ రైతులకు స్థిరమైన యూరియా సరఫరాకు మార్గం. కర్మాగారం బలపడితేనే రైతుల కష్టాలు తగ్గుతాయి అని వంశీకృష్ణ పేర్కొన్నారు.

## స్వచ్ఛ ఏవం హరిత రేటింగ్‌కు జిల్లా నుండి 8 పాఠశాలలు ఎంపిక



కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్‌లో జిల్లా నుండి ఎనిమిది పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్-జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే ప్రధానోపాధ్యాయులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రేటింగ్ కోసం నిర్దేశించిన ఆరు కాంపోనెంట్లను పూర్తిగా అమలు చేసి ప్రతి విభాగంలో శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు. ఎంపికైన పాఠశాలలు కొండాపూర్, ఇస్లాంనగర్, కాసారం, ఒద్యారం, పచ్చునూర్, అన్నారం, ధర్మారం, కుమ్మరిపాడిగా ఉన్నాయి.

## శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్య అవగాహన



కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) జిల్లాలో మహిళలకు ఆరోగ్యం, పిల్లల పోషణపై అవగాహన పెంచడంలో శుక్రవారం సభ కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆమె పాల్గొన్నారు. శుక్రవారం సభల ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కలుగుతోందని, ఉచిత వైద్య పరీక్షలతో రక్తహీనత వంటి సమస్యలను అధిగమిస్తున్నారని చెప్పారు. పిల్లల బరువు, ఎత్తు వంటి అంశాలపై తల్లుల్లో అవగాహన పెరిగి, పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని వివరించారు. అంగన్వాడీ విద్య ఆటపాటలతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని, అక్కడ క్రమం తప్పకుండా ఆరోగ్య పరిశీలనలు జరుగుతున్నాయని తెలిపారు. దివ్యాంగ పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలు నాలుగు ఏ.ఎన్.సి పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదైన టీఫా స్కానింగ్ సౌకర్యం కూడా ఉచితంగా లభిస్తుందని తెలిపారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ మహార్యాలీకి కరీంనగర్ కాంగ్రెస్ నాయకుల తరలింపు

కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఢిల్లీలో రామ్‌లీలా మైదానంలో జరగనున్న చలో ఢిల్లీ మహార్యాలీ సభలో పాల్గొనడానికి కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. దేశంలో జరుగుతున్న ఓటు చోరీకి నిరసనగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఈ బహిరంగ సభ నిర్వహించబడుతోంది. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు రైలు మార్గంలో ఢిల్లీకి చేరుకుని సభలో పాల్గొననున్నారు. లక్షలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు రామ్‌లీలా మైదానంలో జరిగే ఈ మహాసభకు హాజరుకానున్నారు.



## హుస్నాబాద్ పొట్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**హుస్నాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, కొనుగోళ్లు వేగవంతం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మిల్లర్లు తరుగు పేరిట రైతులను దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 40 కిలోల బస్తాకు 43 కిలోల కంటా వేస్తూ మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ధాన్యం తీసుకోవడానికి సాకులు చెబుతూ రైతులను అవస్థలకు గురి చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రోజులు గడుస్తూ నిలిచిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటూ తిరుగుతున్నా రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జెరిపోతుల లక్ష్మన్, సునీతతో పాటు రైతులు పాల్గొన్నారు3

## శాతవాహన విశ్వవిద్యాలయంలో బాలికల వసతి గృహ సహాయ వార్డెన్‌గా జయంతి




**కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శాతవాహన విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ పార్ట్‌టైమ్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జి. జయంతికి బాలికల వసతి గృహ సహాయ వార్డెన్‌గా నియామక ఉత్తర్వులు రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్ జారీ చేశారు. జయంతి చీఫ్ వార్డెన్ కార్యాలయంలో డాక్టర్ నజీముద్దీన్ మున్వర్‌కు జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ వార్డెన్ మాట్లాడుతూ హాస్టల్ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, వసతి గృహ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఇబ్బందులు ఎదురైతే తనకు తెలియజేయాలని లేదా పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్స్ డాక్టర్ కృష్ణ కుమార్, డాక్టర్ ఎస్. కిరణ్, సావిత్రి, వసతిగృహ సంరక్షకురాలు సంధ్య పాల్గొన్నారు.

## కూచనపల్లి గ్రామంలో మంద కవిత ప్రచారం చర్చనీయాంశం



**హుస్నాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కూచనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మంద కవిత తన ప్రత్యేకమైన ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కుటుంబ సభ్యులను పాలనలోకి తేవనని స్పష్టంగా చెప్పడం, యువతరానికి దగ్గరగా ఉండే విద్యావంతురాలిగా సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని గ్రామంలో బలమైన చర్చ నడుస్తోంది. గ్రామాభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన మేనిఫెస్టోలో మౌలిక వసతులు, కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు, డ్రైన్స్, నీటి సమస్యల పరిష్కారం, రైతులకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం వంటి అంశాలను ప్రస్తావించారు. కోతుల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల సమస్యల పరిష్కారం, ఇండ్ల స్థలాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, బీసీ వర్గాలకు ప్రత్యేక హాల్స్ ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న రెడ్డి కమ్యూనిటీ హాల్ పూర్తి చేయడం వంటి వాగ్దానాలు చేశారు. రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసునని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపారు. అధికార కాంగ్రెస్‌లో చీలిక రావడం, నేతల మధ్య సమన్వయ లోపం కారణంగా పార్టీలకతీతంగా మంద కవితకు మద్దతు పెరుగుతోందని గ్రామంలో చర్చ జరుగుతోంది. మహిళలు, యువతరం ఆమెకు బాసటగా నిలుస్తుండగా, ఉంగరం గుర్తుపై ఓటు వేయడానికి ఓటర్లు సిద్ధమవుతున్నారని గ్రామ ప్రజల్లో చర్చ నడుస్తోంది.

# రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి అవసరం



**కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : రేకుర్తి ఊరగుట్ట ప్రాంతంలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దుర్గం మారుతి కోరారు. జనవరి 2026 చివరి వారంలో జరగనున్న జాతర ఏర్పాట్లకు సంబంధించి దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి సమక్షంలో టెండర్ ప్రక్రియ కొనసాగింది. 1990 నుంచి ప్రతి సంవత్సరం జాతర జరుగుతున్నా ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా మౌలిక సదుపాయాలు లేకపోవడం భక్తులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. లైటింగ్, నీటి వసతి, శాశ్వత మరుగుదొడ్లు, సీసీ రోడ్డు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఆలయ భూమిని కబ్జాల నుంచి రక్షించి అమ్మవారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. జాతర ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, దేవాదాయశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని జాతర ప్రాంగణాన్ని పవిత్రంగా తీర్చిదిద్దాలని, మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా సందర్శించి అభివృద్ధి చర్యలు చేపట్టేలా ఆదేశించాలని కోరారు. భక్తుల తరఫున ఆలయ అభివృద్ధి కోసం అనేకసార్లు మెమోరండాలు సమర్పించినా స్పందన లేకపోవడం విచారకరమని దుర్గం మారుతి పేర్కొన్నారు.

## సర్పంచులకు ఘన సన్మానం



**పెద్దపల్లి, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన 18 మంది సర్పంచులు, వార్డు సభ్యులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో వీధిలైట్లు, శానిటేషన్, త్రాగునీటి సమస్యలపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కాంగ్రెస్ సర్పంచుల విజయానికి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి కారణమని పేర్కొన్నారు. రెండవసారి గెలిచిన సర్పంచులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి, సేవాగుణంతో పనిచేస్తూ గ్రామస్తుల మన్ననలు పొందాలని ఆయన సూచించారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు తన కుటుంబ సభ్యులేనని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజన వేణ సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



**నిజాంబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి కలిసి పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి అంటే కేవలం పనులు ప్రారంభించడం మాత్రమే కాకుండా ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వాటిని సమయానికి అమలు చేయడం ముఖ్యమని అన్నారు. ప్రజలతో అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, బీజేపీ అభ్యర్థులు ఇదే నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. రైతు వేదికలు, రేషన్ బియ్యం, స్మశాన వాటికలు, ఇంకుడు గుంతలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, మరుగుదొడ్లు, శుద్ధి నీరు, రహదారులు, వెలుగులు, పరిశుభ్రత వంటి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పారదర్శక అమలుతో గ్రామాల్లో మార్పు తీసుకురాగలరని తెలిపారు. గ్రామ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్న ఈ సమయంలో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు ఇల్లేందుల ప్రభాకర్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిషేధాజ్ఞలు



**కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్** : రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న జరగనున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కఠిన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు జారీ చేశారు. చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు, శంకరపట్నం మండలాల్లో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14 రాత్రి 11:59 గంటల వరకు అమలులో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫకీర్ పేట్ సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ హనుమంతరావుకు వెలిచాల రాజేందర్ ఆశీస్సులు



**కరీంనగర్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ రూరల్ మండలం ఫకీర్ పేట్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన బొద్దుల విజయలక్ష్మి -లక్ష్మీనారాయణ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు వారికి ఆశీస్సులు అందించి శాలువాతో సత్కరించారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని సూచించారు. అదేవిధంగా నగునూర్ గ్రామ ఉప సర్పంచ్‌గా గెలుపొందిన బొనగిరి హనుమంతరావు కూడా రాజేందర్ రావును కలిశారు. ఆయనను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పరిశీలన



**సిద్దిపేట, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ హైమావతి దుబ్బాక, అక్బర్‌పేట భూంపల్లి, మిరుదొడ్డి, తొగుట మండలాల్లోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో విద్యుత్, లైట్స్, ఫ్యాన్స్, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని ఆమె అధికారులను ఆదేశించారు. వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించేందుకు నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం పూర్తి చేయాలని, పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై దాసరి మనోహర్ రెడ్డి విమర్శలు

**పెద్దపల్లి, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూలపల్లి మండలంలోని పెద్దాపూర్, జూలపల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు దాసరి మనోహర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చి, ఎన్నికల తరువాత వాటిని పూర్తిగా మరచిపోయిందని ఆయన ఆరోపించారు. అభివృద్ధి అంటే పత్రికల్లో ఫోటోలు కాదు, గ్రామాల్లో కనిపించాలి. రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అని మండిపడ్డారు.మహిళలకు నెలకు 2500, వృద్ధాప్య పెన్షన్ 4000, వికలాంగులకు 6000, కల్యాణ



లక్ష్మికి తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆయన గుర్తు చేశారు. గత రెండు సంవత్సరాలకు మహిళలకు 60,000, పెన్షనర్లకు 48,000, వికలాంగులకు 48,000 బాకీగా ఉందని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.గ్రామాల్లో శాంతి, సుభిక్షాలు నిలవాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులే సరైన ఎంపిక అని ఆయన పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే ఊర్లలో ఉద్రిక్తత, ఇష్టారాజ్యం పెరుగుతాయి" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, కార్పొరేటర్ సతీష్, అనిల్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన అంకురి వెంకటయ్య



**బల్మూరు, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అంకురి వెంకటయ్య బి ఆర్ ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఓబీసీ చైర్మన్ వంగ గిరి వర్ధన్ కండువా కప్పి వెంకటయ్యను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉల్లెందుల బక్కయ్య, ఉల్లెందుల కృష్ణయ్య, ఉల్లెందుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ–కేయూ అభివృద్ధి, విద్యా బలోపేతంపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ స్పందన

**వరంగల్ పశ్చిమ,
డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు కాకతీయ విశ్వవిద్యాలయ గెస్ట్ హౌస్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం, నాన్–టిచింగ్ ఉద్యోగుల సంఘం ఆహ్వానంపై జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్ల రూపాయలు మంజూరు చేసిన నిర్ణయాన్ని ఆయన ప్రశంసించారు. అదే విధంగా కాకతీయ విశ్వవిద్యాలయానికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ఉత్తర తెలంగాణ విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను బలోపేతం చేయాలని విశ్రాంత ఆచార్యులు, ఎన్జీవో సంఘ ప్రతినిధులు కోరారు. గత రెండు దశాబ్దాలుగా రాష్ట్ర విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని వారు పేర్కొన్నారు.



యూనివర్సిటీ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో తన చొరవను గుర్తించి సంఘాలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ కలిసి కృషి చేస్తామని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు సదానందం, కూరపాటి వెంకట్ నారాయణ, రవీందర్, ఎర్రగట్టు స్వామి, ఎర్రం రామ్ రెడ్డి, సమ్మయ్య, కందకట్ల సుధాకర్, అలాగే విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు నాగేశ్వరరావు, కృష్ణమాచారి, ప్రభాకర్, మల్లయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.శుక్రవారం సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ మహానగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజల శాంతి –సమృద్ధులు వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, సయ్యద్ విజయరజాలి, ఆలయ కమిటీ డైరెక్టర్లు ఆంజనేయులు, పూర్ణ, స్థానిక డివిజన్ అధ్యక్షులు సంగీత్, ప్రధాన అర్చకులు, అభిమానులు పాల్గొన్నారు.

# చారగొండలో బలరాం గౌడ్ మద్దతుగా ప్రచారం



**చారగొండ ,డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా వంగూరు మండలం చారగొండలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బలరాం గౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మాజీ జెడ్పిటిసి రాంబాబు, అప్ప శివ, చింతల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ర్యాండమైజేషన్




**సిద్దిపేట, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల భాగంగా పోలింగ్ అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలోని 10 మండలాల 182 గ్రామాల్లో 1644 వార్డులకు సంబంధించి మొత్తం 4409 మంది అధికారులను స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కేటాయించారు. అనంతరం తుది జాబితాలను సంబంధిత శాఖలకు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనలకు లోబడి జరగాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, సమస్యాత్మక కేంద్రాల పరిశీలన, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. 14వ తేదీ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1 వరకు కొనసాగుతుందని, అనంతరం కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం పూర్తి చేయాలని బిఎల్‌ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టి ఆర్ పి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బొడ్డుపల్లి చంద్రశేఖర్ నియామకం



**హైదరాబాద్ డిసెంబర్ 12. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి) యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బొడ్డుపల్లిలి చంద్రశేఖర్ ని అధికారికంగా నియమిస్తూ, టిఆర్పి టి ఆర్ పి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, యువత చైతన్యం, బీసీ బహుజన హక్కుల రక్షణలో యువజన విభాగం కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని సూచించారు. యువతకు ఆత్మవిశ్వాసం నింపే నాయకుడిగా చంద్రశేఖర్ నియామకం పార్టీకి నూతన శక్తిని తీసుకొస్తుందని అన్నారు."యువతలో నూతన ఊపు తీసుకురావాలి టి ఆర్ పి ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి ప్రజల సమస్యలకు పక్షపాతం లేకుండా నిలబడాలి " అని మల్లన్న సూచించారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, బందారపు నర్సయ్య, నాయకులు శ్రీ పాకాల నర్సింహ్మా, శ్రీ చింతపండు ప్రభాకర్, కిరణ్ ముదిరాజ్, డాక్టర్ సూర్య నారాయణ, వినీత్, శ్రీనివాస్, దశరథ, మల్లేష్,సుతారపు రంగన్న తదితరులు పాల్గొన్నారు. టి ఆర్ పి యువజన విభాగంలో కొత్త నాయకత్వం రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. యువతకు చేరువగా, బహుజన హక్కుల కోసం పోరాడే దిశగా చంద్రశేఖర్ యువజన విభాగాన్ని ముందుకు నడిపిస్తారని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**ఒంగోలు డిసెంబర్ 12. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో ఒంగోలు మా స్నేహితులు, మా మిత్రుడు అయిన భారతీయ యువసేవ సంఘం సౌత్ ఇండియా కోఆర్డినేటర్ నాళీ మధుసూదన్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు మద్దిశెట్టి బృందం తెలియజేసింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో నిర్వహించిన వేడుకల్లో మద్దిశెట్టి బృందం ముఖ్య అతిథులుగా పాల్గొంది. ఈ కార్యక్రమంలో పల్లగాని శ్రీనివాసరావు గౌడ్ కూడా పాల్గొన్నారు.

# దోరెపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా మారగాని నిర్మల -నరేష్

**నల్లగొండ, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కనగల్ మండలం దోరెపల్లి గ్రామం ఉపసర్పంచ్ గా మారగాని నిర్మల -నరేష్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉప సర్పంచ్ గా తన ఎన్నికకు సహకరించిన వార్డ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజాసేవ లక్ష్యంగా చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ .



**దేవరకొండ డిసెంబర్ 12. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దేవరకొండ మండలం ఎల్లారెడ్డిబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీల నుంచి పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్ లో సముచిత స్థానం ఉంటుంది అని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీను,వెంకటయ్య,ఎల్లయ్య,
తదితరులు ఉన్నారు.


## గ్రామా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా



**దేవరకొండ డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానాని సిపిఐ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య అన్నారు శుక్రవారం డిండి మండలం ఎర్రారం గ్రామంలో కాంగ్రెస్ మరియు సిపిఐ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్నానని కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు .ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు యువకులు ఓటర్లు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రచారం..
# ఇక పైసల పంచాయితీ..?

-పంచాయితీ ప్రచారానికి తెర
-పల్లెల్లో ఓటర్లకు ఎరా..ఉపొందుకున్న మద్యం పంపిణి






**కద్దాల్, డిసెంబరు 12, (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: కద్దాల్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ఇన్ని రోజులు మోత మోగిన మైక్‌లు శుక్రవారం సాయంత్రం మూగబోయాయి. గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్న అభ్యర్థులు చివరి రోజు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మేజర్ పంచాయతీలు, మండల కేంద్రాలు, ఇతర ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించారు. ఇదిలా ఉంటే వైన్ షాపులు మూతపడ్డాయి. దీనికి తోడు పంచాయతీ ఎన్నికలు జరిగే మండలాల్లో పలు ప్రత్యేక సెక్షన్ల అమలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కద్దాల్ పట్టణంలో రాజకీయం పతాక స్థాయికి చేరింది.

**మద్యం దుకాణాలు బంద్..**

ఎన్నికలకు మరొక్క రోజే గడువు ఉండటంతో అభ్యర్థులు ఓట్లు రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు. అన్ని అస్త్రాలు ప్రయోగిస్తూ వస్తున్న అభ్యర్థులు ఇప్పుడు ప్రలోభాలకు తెర లేపబోతున్నారు. పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టిన అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్లకు పెద్ద మొత్తంలో డబ్బులు అప్పగిస్తున్నట్లు సమాచారం. ఆయా పోలింగ్ కేంద్రాల ఏజెంట్లతో ప్రధాన పార్టీల అభ్యర్థులు మాట్లాడి డబ్బులు సమకూర్చుతున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా మహిళా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలపై దృష్టి కేంద్రీకరించి, వారికి పెద్దఎత్తున నగదు పంపిణీ చేసే పనిలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఇలా గెలుపే ధ్యేయంగా అభ్యర్థులు ఇన్నాళ్లు ప్రచారం చేయగా, ఇప్పుడు ప్రలోభాలకు తెర లేపబోతున్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగే మండలాల్లో శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికలు ముగిసేవరకు మద్యం



షాపులు, కల్లు దుకాణాలను మూసి ఉంచుతున్నారు.

**పోలీసుల ప్రత్యేక బృందాల తనిఖీలు..**

అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలతో పోటీ పడుతున్నారు. కుల, సంఘాలు, మహిళలు, యువ ఓటర్లతో సంప్రదింపులు జరుపుతున్నారు. మహిళా ఓటర్లే టార్గెట్‌గా పావులు కదుపుతున్నారు. అయితే ఎన్నికలు నిష్పక్షపాత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించే అభ్యర్థులతో పాటు ఇతరులపై కూడా చర్యలు ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అధికారులు అదనపు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఆంక్షలపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రత్యేక బృందాలు తనిఖీలు ముమ్మరం చేశారు. పంచాయతీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఈ నెల 12తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేరేడుగొమ్ము మండలంలో విస్తృతంగా సర్పంచ్ ఎన్నికల ప్రచారం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ డిసెంబర్ 12. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం ,ఈనెల 17వ తారీఖున జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం నేరేడుగొమ్ము మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం మండల ముఖ్య నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఆయన మాట్లాడుతూ ఏ పల్లెలో చూసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్న గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని, నేరేడుగొమ్ము మండలంలోని మండల కేంద్రం, కొత్తపల్లి కొత్తపల్లి, పెద్దమునిగల్ మరియు వైజాగ్ కాలనీలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రచారం నిర్వహించారు. 10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో, ప్రతి పల్లెలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.తెలంగాణలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకుంటే మీ గ్రామాలు అభివృద్ధిలో ముందుండే అవకాశం ఉంది కాబట్టి కాంగ్రెస్ సర్పంచులను గెలిపించుకోవాల్సిందిగా ప్రజలను కోరారు.గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పరిపాలనలో సర్పంచులకు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు ఎలాంటి నిధులు లేక ఎక్కడి అభివృద్ధిలో అక్కడనే ఆగిపోయాయని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే మీ గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

## మహబూబాబాద్ జిల్లా అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై స్పష్టమైన సూచనలు



**మహబూబాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి సమర్పించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి. శ్రీనివాస్ సూచించారు.పెద్ద వంగర గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రూ.5 వేల లోపైన ఖర్చులు ఉంటే నేరుగా నగదు చెల్లించవచ్చని, అంతకు మించి ఖర్చులు చెక్కు లేదా ఆర్టీజీఎస్ ద్వారా మాత్రమే చెల్లించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన 45 రోజుల్లోగా మొత్తం లెక్కలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.నిబంధనలకు మించి ఖర్చు చేసినా, తప్పుడు లెక్కలు చూపినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక పంచాయతీకి అనుమతి తీసుకున్న వాహనాన్ని మరో పంచాయతీలో ఉపయోగిస్తే దాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం సూచనల ప్రకారం తనిఖీల నిమిత్తం తెలిపిన తేదీల్లో అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రకటనల వ్యయాలను ఎంసీఎంసీ కమిటీ అనుమతుల ద్వారా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. వేణుమాధవ్, తాసిల్దార్ వినోద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే



**మహబూబాబాద్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఏరియా హాస్పిటల్ వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో లభించే వైద్య సౌకర్యాలు, ఆరోగ్య పథకాల ప్రయోజనాలు, అత్యవసర సేవలు వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంవో జగదీశ్వర్ రావు, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆయేషా, అసిస్టెంట్ డీఎం & ఎచ్‌ఓ సారంగం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మీడియేటర్ చెన్న మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు.వక్తలు యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే ప్రాముఖ్యతను వివరించారు. 24 గంటల అత్యవసర సేవలు, అవుట్‌పేషెంట్ – ఇన్‌పేషెంట్ చికిత్స, ప్రసూతి సేవలు, శిశువుల అత్యవసర చికిత్స, టీకాల కార్యక్రమం, డయాగ్నస్టిక్ సేవలు, రక్త పరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్ వంటి అనేక వైద్య సౌకర్యాలు జిల్లా ఏరియా హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనంగా ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా ప్రజలకు అందించే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, న్యాయవాదులు గుగులోత్ సునీత, మణికొండ ప్రవీణ, బూరుగు శ్రీనివాస్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రజల్లో ఆరోగ్య హక్కులపై అవగాహన పెంపొందించి, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవలను ఎక్కువ మంది వినియోగించుకోవాలని వైద్యులు సూచించారు.కార్యక్రమాన్ని ఏరియా హాస్పిటల్ వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది.

## ఎన్నికల భద్రతపై అదనపు ఎస్పీ రత్నం పరిశీలన

**మిడ్జిల్, డిసెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు సున్నిత పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ రత్నం శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రత్యేక బలగాలను



మోహరించినట్లు వారు తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. అడిషనల్ ఎస్పీతో పాటు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు సిబ్బంది వున్నారు



# థియేటర్లలో బాలయ్య 'తాండవం'

## 'అఖండ 3'కి హింట్ ఇచ్చిన మేకర్స్.

నందమూరి బాలకృష్ణ సినిమా వచ్చిందంటే ఆయన అభిమానులతో పాటు సినిమా ప్రేక్షకులకు థియేటర్ల వద్ద పండుగ వాతావరణం ఉంటుందన్న విషయం తెలిసిందే. అదే ఉత్సాహంతో బాలయ్య బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం' నేడు ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలతో విడుదలైంది. మార్నింగ్ షో నుంచే ఈ చిత్రం అభిమానులను అలరిస్తూ ముందుకు దూసుకెళ్తోంది. 'అఖండ' విజయపరంపరను కొనసాగిస్తూ వచ్చిన ఈ సినిమాలో బాలకృష్ణ తన నట విశ్వరూపంతో, పవర్‌ఫుల్ డైలాగ్స్, యాక్షన్ ఎపిసోడ్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేశారని తెలుస్తోంది. థియేటర్ల వద్ద బాలయ్య అభిమానుల సందడి మామూలుగా లేదు. పెద్ద ఎత్తున డప్పులు, డాన్సులు, బాణసంచా కాల్చుతూ చేస్తున్న 'ఫ్యాన్స్ రచ్చ' వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే అభిమానుల ఆనందాన్ని పతాక స్థాయికి చేర్చింది సినిమా క్లైమాక్స్. ఊహించని విధంగా చిత్రబృందం ఈ సినిమా చివర్లో 'అఖండ 3' కి సంబంధించిన హింట్ ఇచ్చింది. మూడో భాగం 'జై అఖండ' పేరుతో రాబోతున్నట్లు టైటిల్స్‌లో ప్రకటించడంతో నందమూరి అభిమానులు మరింతగా ఖుషీ అవుతున్నారు. బాలయ్య-బోయపాటి కాంబినేషన్‌లో మరో మాస్ జాతర ఖాయం అంటూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.



# ఆహా.. ఏముంది హెబ్బా

# 1990 దశకం నాటి కథలో భాగ్యశ్రీ

జయాపజయాలతో సంబంధం లేకుండా తెలుగులో భారీ అవకాశాలతో దూసుకుపోతున్నది మరాఠీ భామ భాగ్యశ్రీ బోర్సే. చూడముచ్చటైన అందం, చక్కటి అభినయంతో ఈ అమ్మడు యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఇటీవలే ఈ సొగసరి 'ఆంధ్రకింగ్ తాలూకా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది.తాజా సమాచారం ప్రకారం భాగ్యశ్రీ బోర్సే తొలిసారి మహిళా ప్రధాన చిత్రంలో నటించనున్నట్లు తెలిసింది. 90దశకం మద్యపాన నిషేధం నాటి రోజుల్లో జరిగే కథ ఇదని, ఇందులో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడే ధీరోదాత్తురాలైన యువతిగా భాగ్యశ్రీ బోర్సే పాత్ర ఉంటుందని సమాచారం.స్వప్న సినిమాస్, వేణు ఊడుగుల సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. అయితే ఈ వార్తల్లో నిజమెంతుందో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.



# బోల్డ్ & ఫన్.. ఇషా రెబ్బా '3 రోజెస్ సీజన్ 2' ట్రైలర్ విడుదల!




తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.

# దురధర్ సినిమా అద్భుతంగా ఉంది

## సినిమా చూసి ప్రశంసలు కురిపించిన అల్లు అర్జున్




బాలీవుడ్‌లో కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న 'ధురంధర్' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు అగ్ర కథానాయకుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . తాజాగా ఈ సినిమాను వీక్షించిన బన్నీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఇప్పుడే 'ధురంధర్' సినిమా చూశాను. అత్యుత్తమ నటన, అద్భుతమైన సాంకేతిక అంశాలు, అద్భుతమైన సౌండ్‌ట్రాక్‌లతో కూడిన అద్భుతమైన చిత్రం ఇది. నా సోదరుడు రణ్‌వీర్ సింగ్ తన నటనతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. సినిమా మొత్తానికే హైలైట్‌గా నిలిచాడు. అలాగే అక్షయ్ ఖన్నా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ తమ తమ పాత్రల్లో జీవించారు అని చెప్పవచ్చు. అలాగే హీరోయిన్ సారా అర్జున్ నటన కూడా ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాను నిర్మించిన సాంకేతిక నిపుణులు, నటీనటులు, సిబ్బంది, జ్యోతి దేశ్‌పాండే, జియో స్టూడియోస్‌కు నా అభినందనలు. అలాగే అన్నిటికంటే ముఖ్యంగా? ఈ చిత్రానికి కెప్టెన్, అద్భుతమైన ఫిల్మ్ మేకర్ ఆదిత్య ధర్. మీరు పూర్తి పట్టుదలతో ఒక గొప్ప దర్శకుడిగా ఈ సినిమాను విజయవంతంగా రూపొందించారు. నాకు సినిమా చాలా నచ్చింది! అందరూ తప్పకుండా ఈ సినిమా చూడండి అని అల్లు అర్జున్ రాసుకొచ్చాడు.